

కామనగరువులో లింగ వివక్షపై ర్యాలీ

ప్రజాశక్తి అమలాపురం రూరల్

కామనగరువు పంచాయతీ నందు బుధవారం సర్పంచ్ నక్కా అరుణకుమారి అధ్యక్షతన లింగ వివక్ష పై ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజలపూడి భాస్కరరావు, డిఆర్‌డిఎ ఎపిఎం, విఒఎలు, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, డ్వాక్రా మహిళలు, ఆశావర్కర్లు, న్యాయ విజ్ఞాన వేదిక లాయర్లు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీ లో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

సత్వర వైద్య సేవల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -అమలాపురం

పుట్టుకతోనే అంగవైకల్యాలు ఉన్న చిన్నారులను గుర్తించి సాధారణ చిన్నారులు మాదిరిగా వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన జిల్లా సత్వర వైద్య సేవలు చికిత్స కేంద్రాన్ని స్థానిక ప్రాంతీయ ఆస్పత్రి నందు రాష్ట్ర రవాణా శాఖ పినిపే విశ్వరూప్ బుధవారం ప్రారంభించారు స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు జాతీయ ఆరోగ్య మిషన్ నిధులైన రూ. కోటి ఆరు లక్షల వ్యయంతో ఈ జిల్లా సత్వర వైద్య సేవలు కేంద్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిలయ న్స్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకా రంతో సుమారుగా రూ.25 లక్షలు వ్యయంతో నూతనంగా ప్లేట్లెట్స్ విభజన చేసే మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని దానిని కూడా నేడు ప్రారంభించుకోవడం అద్భుత మైన విషయం అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, లోపాలు అభివద్ధిలో జాప్యాలు లేదా వైకల్యాలు లేదా న్యూరో- బిహేవియరల్ సమస్యలు లేదా వైకల్యాల కోసం, ప్రమాదంలో ఉన్న పిల్లలకు సంపూర్ణమైన పద్ధతిలో మద్దతు ఇవ్వడానికి జిల్లా సత్వర వైద్య సేవల కేంద్రం అవసరమ న్నారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఐ.వెంకటేశ్వర రావు, రాష్ట్ర దశ్యకళల అకాడమీ చైర్మన్ కె.సత్య శైలజ, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్.శంకర్రావు, డాక్టర్ సుప్రియ, హితకారిణి సమాజం అధ్యక్షులు కె.మణికుమారి, పురపాలక సంఘ అధ్యక్షులు రెడ్డి సత్య నాగేంద్రమణి, మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, రెడ్ క్రాస్ కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు..


ప్లేట్లెట్స్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్‌సి ఐవి

భూమి హక్కుదారుల భద్రతే లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

భూముల హక్కుదారుల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం కీలక అడుగులేసిందని, భూమిపై కచ్చితమైన యాజమాన్య హక్కులను నిర్ధారించేందుకు సరికొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చిందని కొత్తపేట ఎంఎల్‌ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, కొత్తపేట ఆర్‌డిఒ ఎం.ముక్కంటి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మడికి, పినపళ్ళ, పెదపల్ల, కలవచర్ల, సందిపూడి గ్రామాల రైతులకు జగనన్న భూ హక్కు పత్రాలను వారు బుధవారం అందజేశారు. వారు మాట్లాడుతూ ధ్రువీకరించిన భూ యాజమాన్య హక్కుల (కన్‌ఫర్మ్‌డ్ టైటిల్ విధానం) వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేసి, భూ హక్కు యాజమాన్య చట్టంలో కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా కీలక మార్పులతో కొత్తగా రూపొందించిన జగనన్న భూ హక్కు యాజమాన్య చట్టానికి శాసనసభ ఆమోదం తెలిపిందన్నారు. వివాదాల పరిష్కారానికి సరికొత్త మార్గం పలు వివాదాలతో ప్రస్తుతం భూముల యాజమాన్యం సంక్లిష్టంగా మారిన విషయం తెలిసిందేనన్నారు. కచ్చితమైన భూ హక్కు దారుల వివరాలు తెలుసుకోవడం, భూ యాజమాన్య హక్కుల రిజిస్టర్లు భూముల రీ సర్వే జరుగుతున్న క్రమంలో ప్రతి గ్రామం లో ధ్రువీకరించిన భూ యాజమాన్య హక్కుల రిజిస్టర్లు తయారవుతున్నాయన్నారు. ఆ రిజిస్టర్లలో ఆ గ్రామానికి చెందిన పక్కా యాజమాన్య హక్కులున్న భూముల వివరాలుంటాయన్నారు. ఎవరైనా ఆ భూములపై వివాదాలు సష్టించేందుకు కోర్టుకెళ్లినా ఈ రిజిస్టర్ల ఆధారంగా కోర్టు వాటిని కొట్టేస్తోందన్నారు. దీనివల్ల భూ యజమానులకు భద్రత ఏర్పడుతుందని ఇందుకోసమే అనేక మార్పులతో కొత్త భూ హక్కు యాజమాన్య చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ హక్కుల రికార్డుల ఆధారంగా భూముల రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగేందుకు వీలవుతుందన్నారు. భూములకు సంబంధించిన డిజిటల్ రికార్డులు తయారవుతాయన్నారు. ఈ రికార్డుల నిర్వహణ బాధ్యతలు చూసేందుకు కొత్తగా రాష్ట్ర స్థాయిలో భూ సాధికార సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సంస్థ భూమి హక్కుల రియల్ టైమ్ డేటాను తయారు చేసి వాటిని నిర్వహిస్తుందని, హామీతో కూడిన హక్కుల యాజమాన్య విధానం అమల్లోకొస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, తహశీల్దార్ జి.లక్ష్మీపతి, ఎంపిడిఒ కె.జాన్ లింకన్ తదితరులు పాల్గొన్నారు.



భూ హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ చిర్ల, ఆర్‌డిఒ ముక్కంటి

సిపిఎస్ రద్దును విస్మరించిన సిఎం జగన్

ప్రజాశక్తి-రాజోలు

ప్రతిపక్షనేతగా ఉండి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్‌ను రద్దు చేస్తానని ఇచ్చిన హామీని సిఎం జగన్ విస్మరించడం శోచనీయమని యుటిఎఫ్ నాయకులు ఆరోపించారు. సిపిఎస్ రద్దును కోరుతూ రాజోలు పిఆర్‌సి నుంచి బుధవారం చేపట్టిన 2కే రన్‌ను ప్రారంభించారు. 2కే రన్ సాయిబాబా టెంపుల్ నుంచి కనకదుర్గ టెంపుల్ వరకు 2కెర న్ చేరుకుంది. అనంతరం నాయకులు మాట్లాడుతూ చెప్పారంటే చేస్తారంతే అని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం సిపిఎస్‌ను ఎందుకు రద్దు చేయలేదన్నారు.కార్యక్రమంలో నాయకులు బేతినీడి శ్రీనివాస్, కేశవరావు, కాశీ విశ్వేశ్వర రావు పలువురు పాల్గొన్నారు.



రాజోలులో 2కె రన్‌ను నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

తాతపూడిలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశిబిరం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాతపూడి లో బుధవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి, ఎంపిటిసి సభ్యురాలు జిత్తుక వెంకటలక్ష్మి లు ప్రారంభించారు. డాక్టర్ జె.అనుజ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా అనూజ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ఎఫ్‌పిసి బృందం ఉదయం నుంచి మధ్యహ్నం వరకు గర్భిణులు, పిల్లలకు, వృద్ధులను పరీక్షించి అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, వృద్ధులు, బాలింతలకు కార్యక్రమ ప్రాముఖ్యతను హెల్త్ ఎడ్యుకేటర్ బి. రామారావు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుత్తుల సూర్యనారాయణ, గ్రామ కార్యదర్శి మోహన్, సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి పి.దివ్యశ్రీ, పి.మనూష, హెల్త్ అసిస్టెంట్లు, టి.రామకృష్ణారావు, వి.వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం లు ఎం.దేవి , పి.శిరోమణి, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అనూజ ప్రియాంక

పాలన అంతా అవినీతి మయం

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

అవినీతి, దౌర్జన్యం, దోపిడి, అక్రమాలకు నిలయంగా వైసిపి ప్రభుత్వ పాలన సాగుతుందని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం పడమర ఖండ్రిక ,అంగర, గ్రామాలలో జరిగిన 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వేగుళ్ల ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ. వైసిపి ప్రభుత్వం అసమర్ధ పాలన పై ప్రజలకు విరక్తి కలిగి ఇదేం కర్మ అని అంటున్నారని విమర్శించారు. గ్రామంలోని వార్డుల్లో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలను ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని వాలంటీర్లను తొలగిస్తారని వైసిపి చేస్తున్న ఆరోపణలు అవాస్తమని అన్నారు. అనంతరం పార్టీ పంపించిన ఫార్మేట్ పూర్తి చేసి, వారి మొబైల్ ద్వారా మిస్డ్ కాల్ చేయిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధిరెడ్డి రామలింగేశ్వరరావు, కొమ్మిశెట్టి సుబ్బారావు, పుత్సల శ్రీనివాస్, అంగర రామనర్సింహరావు (అబ్బాయి), కొండేటి నాగేశ్వరరావు, ముత్యాల వెంకటరావు, అడపా అబ్బు, పువ్వుల చిట్టిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



' ఇదేం ఖర్మ' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల


ద్వారపూడి గ్రామంలో పశువైద్య శిబిరం

నేటికీ అందని పశువుల రక్త నమునాలు

ప్రజాశక్తి -మండపేట

ద్వారపూడి గ్రామంలో ఆవులకు వింత వ్యాధి సోకడంతో పశువైద్య అధికారులు వైద్యశిబిరం ఏర్పాటు చేసి వ్యాధి నిర్ధారణ కోసం ఏడు ఆవుల నుంచి రక్త నమునాలు సేకరించారు. అనంతరం విషయాన్ని పశు వైద్యాధికారులు పక్కన పెట్టారు. ఈ నేపథ్యంలో మిగిలిన పశువులకు వ్యాధి సోకిందని పలు రైతులు వాపోతున్నారు. ప్రధానంగా గ్రామంలోని పశువైద్యశాలలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవలు అందడంలేదని పశుపోశులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారి స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా వైద్య శిబిరం చుట్టూ రక్షణ కూడా లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ స్థలంగా మారింది.

ఈ విషయంపై వైద్య శాఖ ఏడి అనితా కుమారిని వివరణ కోరగా ఇంకా రక్త నమోనాల ఫలితాలు అందలేదన్నారు.

ఘనంగా సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎపి సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సంరద్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. **ఉప్పలగుప్తం** మునిపల్లి కోటుగట్టు లో వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు ఇంటి వద్ద జరిగిన సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలో మంత్రి పినిపే విశ్వరూప్, ఆయన తనయుడు డాక్టర్ శ్రీకాంత్ లు పాల్గొని పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపద రావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక బస్టాండ్ వద్ద కన్వెన్షన్ లో వైసిపి యువ నాయకులు తోట పథ్వి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పథ్వీరాజ్, పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, ఎంపిపి ఉండమట్ల వాసు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్‌లు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కురుపుడి భవాని రాంబాబు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలోని శివల్లో సర్పంచ్ అనసూరి సాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎం మరియమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. హసన్ బాదలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో భూహక్కుసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్రటరీ భాస్కర లక్ష్మి, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది, గ్రామ స్తులు పాల్గొన్నారు. సిఎం జగన్ పుట్టినంరోజును పురస్కరించుకొని రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని రక్తదానం చేశారు. మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం మిన్న అని అన్నారు. ఈ సందర్భంగా 72 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పండు గోవిందరాజు, పెట్టా శ్రీనివాస, టేకుమూడి సత్యనారాయణ, అంబటి నెహ్రూ, నరాల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జగన్ చిత్రపటం ముందు కేక్ కట్ చేశారు. వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు అధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ సమక్షంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పిన్న రాజు శ్రీనురాజు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ, ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** కామనగారువు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. **అయినవిల్లి** సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా మండలం లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు. అభిమానులు కేక్ కటింగ్ చేశారు. గన్నవరపు సూర్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారులు జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాస రావు, గన్నవరపు సాయి ప్రసాద్ రోగులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. **ఆలమూరు** సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుక రావులపాలెం లో జరిగిన రక్తదాన శిబిరానికి ఆలమూరు మండలంలో చెముడులంక, చొప్పెల్ల, పెదపల్ల, బడుగువానిలంక, తదితర గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ˇరలి వెళ్లారు. పలువురు నేతలు రక్తదానం చేశారు. ఆలమూరు మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం** రావులపాలెం ప్రభుత్వ కళాశాలల మైదానం దగ్గరలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో . ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డితో పాటు 56 మంది రక్త దానం చేశారు. **కాట్రేనికోన** కాట్రేనికోనలో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఆధ్వర్యంలో, బలుసుతిప్పలో సర్పంచ్ మల్లాడి ఏడుకొండలు ఆదినారాయణ ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్‌లను కట్ చేసి పంచారు. నల్ల నరసింహమూర్తి, ఏడిద చక్రపాణిరావు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** గ్రామంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలను వైసిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కన్వీనర్ శీలం గోవిందు మేడిశెట్టి దుర్గారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా మురళి, ఎంపిటిసి సభ్యులు శీలం భాస్కరరావు, ఉప సర్పంచ్ బొక్క రాంబాబు పాల్గొన్నారు. **మామిడికుదురు** మండలం నగరం పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య యఱమార్ ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు.



మునిపల్లి లో కేక్ కట్ చేస్తున్న మంత్రి విశ్వరూప్, పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు


రక్తదానం చేస్తున్న రామచంద్రపురం ఎంపిపి భవాని


రావులపాలెంలో రక్తదానం చేస్తున్న ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి


మండపేటలో రక్తదాన శిబిరం

కార్టూ'నిజం'




పట్టాలు అందజేస్తున్న మంత్రి సురేష్, పాల్గొన్న మంత్రి వేణు తదితరులు

సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి -రామచంద్రపురం


పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆయన కొత్తూరు లో టిడ్కో ఆధ్వర్యంలో నిర్వహించిన ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. రామచంద్ర పురం పట్టణంలో 1088 మంది లబ్ధిదారులకు జగనన్న పుట్టినరోజు పురస్కరించుకొని ఇళ్ళ పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. పాల్గొన్న బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్. కలెక్టర్ హిమాన్షు శుక్లా, మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరు శ్రీధర్, ఆర్‌డిఒ సింధు, మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, ఎంపిపి అంబటి భవాని, వైసిపి నాయకులు పెట్ట శ్రీనివాస్. టేకుమూడి సత్యనారాయణ. సర్పంచులు యల్లమెల్లి సతీష్ కుమారి. కట్టా గోవిందు. అనిశెట్టి రామకృష్ణ. పంపన వెంకటరమణ. వీరబోయిన సూరిబాబు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనే లక్ష్యం

ప్రజాశక్తి -అమలాపురం

దేశంలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ స్కూళ్లలో అంబేద్కర్ అందరూ చదువులు అభ్యసించాలనే లక్ష్యంగా 8వ తరగతి విద్యార్థులకు, ఎనిమిదో తరగతి బోధించే ఉపాధ్యాయులకు ఉచిత ట్యాబులను అందజేశారని రాష్ట్ర రవాణా శాఖ పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జెడ్‌పి బాలికలు ఉన్నత పాఠశాల్లో సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని. డిజిటల్ విద్య లో భాగంగా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ట్యాబులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎనిమిదో తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు 2024-25లో సిబిఎస్‌సి విధానంలో ఇంగ్లిష్ మాధ్యమంలో టెన్త్ పరీక్షలు రాసేలా రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేస్తున్న చర్యలో భాగంగా 24 గంటలు పాఠ్యాంశాలు నేర్చుకోవడానికి వీలుగా ఏర్పాటు చేశామన్నారు. పేద విద్యా ర్థులను గ్లోబల్ సిటిజన్‌గా తీర్చిదిద్దే లా డిజిటల్ విధానంలో పాఠ్యాంశా లు అర్థమయ్యేలా మెరుగైన చదువులు దిశగా ఇకపై ప్రతి సంవ త్సరం బైజుస్ కంటెంట్తో కూడిన ఉచిత ట్యాబ్లు ఆఫ్లైన్లో కూడా పనిచేసే విధంగా చర్యలు తీసుకొని పంపిణీ చేశారన్నారు. జిల్లావ్యాప్తంగా ఎనిమిదో తరగతి విద్యను అభ్యసించుచున్న 14,561 మంది విద్యార్థులకు, 8వ తరగతి పాఠ్యాంశాలు బోధించే 1,944 మంది ఉపాధ్యాయులకు వెరసి రూ 54.05 కోట్ల విలువగల ట్యాబ్‌లను అందిస్తారన్నారు. సుమారుగా ఒక్కొక్క ట్యాబ్ విలువ రూ.32 వేలు వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సాలెం రాజు, ఎంఇఒ జి.ప్రకాశం, ఎంపిపి భాగ్యలక్ష్మి మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు ఆహార భద్రత కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, దశ్యకళల అకాడమీ చైర్మన్ కె.సత్య శైలజ, తదితరులు పాల్గొన్నారు.

మండపేట స్థానిక జెడ్‌పిబాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ కార్యక్రమం ఎంఇఒ నాయుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైసిపి యువ నాయకులు తోట పద్వి రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు కురుపు భవాని, కౌన్సిల్లర్లు గ్రంధి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, మండల అభివద్ధి అధికారి ఐదం రాజు, కమిషనర్ టి.రామకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజిని తదితరులు పాల్గొన్నారు.


మండపేటలో విద్యార్థికి ట్యాబ్ అందిస్తున్న రాణి తదితరులు


అమలాపురంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్



ర్యాలీలో పాల్గొన్న ఎస్‌సిఎస్‌టి నాయకులు, టిడిపి నాయకులు

వైసిపి హయాంలో 27 దళిత సంక్షేమ పథకాల రద్దు

కాకినాడలో దళితుల ఆధ్వర్యంలో సమరభేరి ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన 27 దళితుల సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, జిల్లా టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. దళిత సంక్షేమాన్ని, అభివద్ధిని నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో కాకినాడలో దళితుల సమరభేరి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కొల్లా బత్తుల అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, టిడిపి మాజీ ఎంఎల్‌ఎలు వనమాడి కొండబాబు, ఎస్వీఎస్‌ఎన్ వర్మ, వంతల రాజేశ్వరి, దాట్ల బుచ్చిరాజు, వరుపుల రాజా, గొల్లపల్లి సూర్యరావు పాల్గొన్నారు. దళితులను అందరిని ఐక్యం చేసి దళితులు మోసపోతున్న విధానాన్ని తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నాయకులు తెలిపారు.



డీజిల్ బంకు వద్ద ధర్నా చేస్తున్న మత్స్యకారులు

డీజిల్ సబ్సిడీ సొమ్ములు ఖాతాల్లో వేయాలి

-పెట్రోలు బంకు యజమానుల తీరుపై మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

పెట్రోలు బంకు యజమానులు డీజిల్ సబ్సిడీ సొమ్ములు సక్రమంగా ఇవ్వడం లేదని, ప్రభుత్వం అందించే డీజిల్ సబ్సిడీ సొమ్ములు నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని కోరుతూ మత్స్యకారులు బుధవారం ఉప్పాడలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేటకి వెళ్లే మత్స్యకారులకు లీటర్‌కు రూ.9 చొప్పున సబ్సిడీ అంది స్తుందని అయితే గత మూడు నెలల నుండి బంకు యజమాని సబ్సిడీ సొమ్ములను ఇవ్వడం లేదని మత్స్యకారులు తెలిపారు. నెలకు ఒక బోటుకు 300 లీటర్ల డీజిల్ వేయించు కుంటామని సబ్సిడీగా నెలకు 2,700 రూపాయలు రావలసి ఉన్న బంకు యాజమాన్యం మాత్రం చెల్లించడం లేదని తెలిపారు. జగన్ సర్కార్ సంక్షేమ పథకాల సొమ్ములను నేరుగా బ్యాంకు ఖాతాలో వేస్తుండగా మత్స్యకారులకు అందించే డీజిల్ సబ్సిడీ మాత్రం బ్యాంకు ఖాతాలో కాకుండా బంకులకు ద్వారా అందిస్తుండటంతో బంకు యజమానులు మాత్రం సబ్సిడీ సొమ్మును ఇవ్వకుండా స్వాహా చేస్తున్నారని మత్స్యకారులు తెలిపారు. సుమారుగా 1500 బోట్లు ఇక్కడ ఉన్నాయని ఏ ఒక్కరికి సబ్సిడీ సొమ్ములు ఇవ్వడం లేదని తెలిపారు దీంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ కార్డులు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలో సబ్సిడీ సొమ్మును జమ అయ్యేలా చూడాలని వారు కోరారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 11 అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ సిడిపిఓ జి ఉష బుధవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని జే తిమ్మాపురం, పులిమేరు, రాయభూపాలపట్నం, గుడివాడ, గోరింట, జి.రాగంపేట, తామరాడ, గోనేడ, ఎర్రవరం గ్రామాల్లో ఒక్కొక్కటి, చిల్లంగి గ్రామంలో రెండు అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఖాళీలున్నా యన్నారు. స్థానికులైన వివాహిత మహిళలు ఈ ఏడాది జూలై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాల వయసు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 31వ తేదీలోగా తమ సర్టిఫికెట్లతో దరఖాస్తు ఫారాలను అందజేయా లన్నారు. **కరప** మండలం కరప గ్రామపరిధిలో అంగన్వాడి కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టుల ఖాళీలు భర్తీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తాళ్లరేవు ప్రాజెక్టు సమగ్ర శిశు అభివృద్ధి సేవా అధికారిణి వి.మాధవి తెలిపారు. కరపలో సెంటరు- 6, ఓసి, కేటగిరీ అంగన్‌వాడీ కార్యకర్త, సెంటరు-8 సహాయకురాలు బిసి-సి, సెంటరు 7 బిసి-ఇ, సహా యకురాలు, సెంటరు-2 సహాయకురాలు,బిసి-డి ఖాళీలు, కూరాడ గ్రామంలో ఓసి కేటగిరీలో సహాయకురాలు ఖాళీలు వున్నాయని తెలిపారు. 21సంవత్సరాలు వయస్సు నిండి 35 సంవత్సరాలులోపు మహిళలు వుండాలి దరఖాస్తులు తాళ్ళరేవు ప్రోజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయా లని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా నాగు ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం



గోరేటి వెంకన్న నుంచి బహుమతి అందుకుంటున్న నాగు

చత్తీస్ గడ్ రాష్ట్రంలోని భిలాయి లో ప్రవాసాంధ్ర ప్రజానాట్య మండలి, న్యూఢిల్లీ ఆది లీల ఫౌండేషన్ 18,19,20 తేదీలలో నిర్వహించిన అఖిల భారత నాటక పరిషత్‌లో పెద్దాపురం మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కేదారి నాగు ప్రజావాగ్గేయ కారుడు గోరేటి వెంకన్న నుంచి ఉత్తమ మేకప్ ఆర్టిస్టు బహుమతి అందుకున్నారు. చిలకలూరిపేట వారు ప్రదర్శించిన "ఆకలితో సరదాగా" నాటికలో కళాకారు లకు నాగు మేకప్ ఆర్టిస్ట్ గా పని చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, మహా పాతిన రాంబాబు, అప్పన్న నాగును అభినందించారు.

మున్సిపల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

పలాస మున్సిపల్ కమిషనర్ ఆ మున్సిపాలిటీకి చెందిన మహిళా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై వేధింపులకు పాల్పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా ప్రవర్తించినందుకు నిరసనగా బుధవారం పెద్దాపురం మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మున్సిపల్ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. కార్యక్ర మంలో మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి రవికుమార్, కార్యదర్శి పి.ఎస్.కె గాంధీ, సహాయ కార్యదర్శి పి రామకృష్ణ, గౌరవాధ్యక్షులు డి దావీదు రాజు, కోశాధికారి ఎస్ వివిఎస్ మూర్తి పాల్గొన్నారు.

వినియోదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దాపురం

జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా స్థానిక పద్మనాభ కాలనీ లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తూనికలు కొలతలు శాఖ అధికారి వి.మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొన్నారు. మోహన్ తూనికలు కొలతల్లో జరిగే మోసాలపై పయోగాత్మకంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన

జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) -2023 కింద ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ పి.భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకా నంద సమావేశ మందిరంలో కలెక్టర్ కృతికా, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్ఓ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన ఎస్ఎస్ఆర్-2023 కార్యకలాపాలపై ఇఆర్ఒ, ఏఈఆర్ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయా నియోజక వర్గాల ఈఆర్ఒల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా కొత్తగా ఓటరుగా నమోదు, తొలగింపు, ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించడం, బదిలీ తదితరాలకు సంబంధించి 66,499 క్లెయిమ్‌లు, అభ్యంతరాలు వచ్చాయని వీటిలో ఇప్పటికే 49,476 దరఖాస్తుల పరిష్కారం అయినట్టు తెలిపారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఈ నెల 23 నాటికి దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తిచేయాలని సూచించారు. కాకినాడ జిల్లాలో దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ చాలా బాగా జరుగుతోం దని ఇందుకు జిల్లా కలెక్టర్ నేతత్వంలో కషిచేస్తున్న ఈఆర్ఒ, ఏఈఆర్ఒలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతా తనిఖీలు నిర్వహించాలని నిష్పక్షపాతంగా, పారదర్శకతతో, జవాబుదారీతనంతో దరఖాస్తుల పరిష్కారం జరగాలని భాస్కర్ సూచించారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2023లో భాగంగా నవంబర్ 19, 20 తేదీలతో పాటు డిసెంబర్ 3, 4 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2022, నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8 వరకు ఫారం-6 ద్వారా 35,713 దరఖాస్తులను స్వీకరించినట్లు వెల్లడించారు. ఇందులో 18-19 వయసు వారి దరఖాస్తులు 14,583 ఉన్నట్లు వెల్లడిం చారు. వీటితో పాటు మొత్తం దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బివి.రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా వైస్ ఛైర్మన్ కె.సుబ్బారావు, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల సందర్శన

కాకినాడ కార్పొరేషన్ : ఓటర్ల జాబితా పరిశీలకులు పి భాస్కర్, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, ఈఆర్ఓ కె.రమేష్‌తో కలిసి బుధవారం కాకినాడ సిటీ నియోజక వర్గ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. బాలభవన్, గాంధీనగర్ ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ స్టేషన్లలో అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో సవరణలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై ఆయన సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ విషయంలో ఈఆర్వో, కమిషనర్ కే.రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట ఏఈఆర్ఓ సీతాపతి, పలువురు కార్పొరేషన్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ప్రభుత్వం మారితేనే అభివృద్ధి



తాళ్లరేవులో ప్రజలతో మాట్లాడుతున్న దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ ప్రభుత్వం మారితే గానీ మాకు అభివృద్ధి ఉండదని ప్రజలందరూ చెబుతున్నారన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. బుధవారం జి. వేమవరంలో ఆయన ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ద్వారా టిడిపి నాయకులతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సర్వే ఫారాలను పూర్తి చేసి, ప్రతి ఇంటి నుంచి 92612 92612 అను నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయించారు. నిత్యావసర ధరలు అందుబాటులో ఉండాలన్న నిరుద్యోగ సమస్య తీరాలన్న చంద్రబాబు మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుబ్బరాజు అన్నారు. కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ , వాడ్రేవు వీరబాబు, గండి అప్పారావు నాగేశ్వరరావు, వరదరాజు, వీరన్న యాదవ్, పుణ్యమంతుల శ్రీను, లోవరాజు, కట్టా త్రిమూర్తులు, దూళిపూడి వెంకటరమణ (బాబి) తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ పరిధిలోని 13,14,15,16 వార్డులలో ఎమ్మెల్యే నిమ్మకా యల చినరాజప్ప ఆధ్వర్యంలో " ఇదేం కర్మ మన రాష్ట్రానికి " నిర్వహించారు వైసీపీ ప్రభుత్వ పాలనలో ధరలు పెంచడం, పన్నులు వేయడం తప్ప అభివద్ధి శూన్యమన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండదండలందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, కాకినాడ రామారావు, కొరిపూరి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దాపురంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప

వినియోగంలోకి జగన్నాథపురం 2వ వంతెన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జగన్నాథపురం కోటిపల్లి బస్టాండ్ వద్ద గతంలో కుంగి పోవడంతో పూర్తిస్థాయిలో రూ. 5.25 కోట్ల వ్యయంతో ఈ బ్రిడ్జి పున్ననిర్మాణ చేసిన రెండవ వంతెనను సిటీ ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం కౌడ ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ వంతెనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చోడిపల్లి ప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్‌బషీరుద్దీన్, ఎస్ఈ సత్యకుమారి, డిఈ మాధవీ, టీపీఆర్వో కష్ణమోహన్, స్మార్ట్‌సిటీ మాజీ ఛైర్మన్ అల్లి రాజబాబు, స్థానిక మాజీ కార్పొరేటర్ నందం, పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



వంతెనను ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

క్వారీ ప్రమాద నిందితులకు రిమాండ్

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్ పైడిపాల క్వారీ ప్రమాదానికి బాధ్యులైన జి.సత్తిబాబు, ప్రసాద్, రెడ్డి అనే ముగ్గురు నిందితులను బుధవారం తుని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తుని రూరల్ సీఐ సన్యాసిరావు విలేకరులకు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో బాలునికి గాయాలు

ప్రజాశక్తి-పెరవలి

మండలం వెంకటరామపురం గ్రామం చెందిన బొక్క సుబ్రహ్మణ్యం కుమారుడు వయసు రెండు సంవత్సరాలు ఆరుబయట ఆడుకుంటూ ఉండగా పిచ్చుకుక్క నుదుటిపై కరవడంతో స్థానిక ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి తీసుకు వెళ్ళమన్నారు అక్కడ బాలుడికి నుదుటికి ఆపరేషన్ చేయగా లక్ష రూపాయలు ఖర్చు అయిందని బాధితుడు తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో పిచ్చ కుక్కలు పిచ్చలవిడిగా తిరిగి గ్రామస్తులు పై తిరగబడి దాడి చేస్తున్న పట్టించుకునే నాధుడు లేడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజుల నుండి విచ్చలవిడిగా కుక్కలు పెరిగిపోతున్న గ్రామపంచాయతీ వారు ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవు. మండలంలోని ముక్కామల ఖండవల్లి కానూరు పెరవలి ఇతర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా కుక్కలు పెరిగి దాడులు చేస్తున్న పంచాయితీ మండల స్థాయి అధికారులు ఇప్పటి వరకు ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవు ప్రజలు పిల్లలు వీటి బారిన పడి ప్రాణాలు మీదకు తెచ్చుకున్న అధికారులకు చీమకుట్టినట్టు లేదని పలువురు అంటున్నారు ఇకనైనా ప్రజలు కుక్కకాటు బారిన పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హోం గార్డుపై కేసు

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ హోమ్ గార్డ్ మోసుగంటి సురేష్ పై కేసు నమోదు అయ్యింది. ఈదరపల్లి కి చెందిన సానబోయిన నాగబాబు హోమ్ గార్డ్ సురేష్ దగ్గర రూ.రెండు లక్షలు అప్పుగా తీసుకున్నారు.రెండు నెలలు వడ్డీ బాకి ఉండటంతో హోమ్ గార్డ్ సురేష్ నాగబాబును ఉద్దేశించి మాట్లాడిన అసభ్య పదజాలం ఆడియోతో నాగబాబు సోమవారం ఎస్పి స్పందన లో ఫిర్యాదు చేశారు. ఎస్పి సుధీర్ కుమార్ రెడ్డి ఆడియో పరిశీలించి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కు ఆదేశాలు జారిచేశారు. వెంటనే కేసు నమోదు చేసి అతని పై తదుపరి చర్యలకు ఉపక్రమించారు. తనను కులం పేరుతో నాగబాబు దూషించాడనీ అంటూ హోమ్ గార్డ్ సురేష్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - సీతానగరం

లంకూరులో బుధవారం గాదంశెట్టి కృష్ణకు చెందిన తాటాకిల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. సంఘటనా స్థలానికి సీతానగరం పోలీసులు చేరుకుని పరిశీలించారు. జనసేన నాయకులు బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, రూ.పదివేల నగదు అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి, ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మట్ట వెంకటేశ్వరరావ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మామిడికుదురు



ఎంపిడిఒ కు ఫిర్యాదు చేస్తున్న పిహెచ్‌సి వైద్యాధికారి

మామిడికుదురు -2 సచివాలయంలో బుధవారం ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో గ్రేడ్ -5 సచివాలయ కార్యదర్శి తనపై దురుసుగా ప్రవర్తించారని నగరం పిహెచ్‌సి వైద్యాధికారిణి కె.స్వర్ణలత ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు.దీనిపై విచారణ నిర్వహించి భద్రత కల్పించాలని ఆమె కోరారు. రోగులను పరీక్షించేసేందుకు ఏర్పాటు చేసిన టేబుల్‌ను లాగేశారని దీంతో కాలికి దెబ్బ తగిలిందని ఆమె వాపోయారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

ఈ విషయమై కార్యదర్శి కి మెమో జారీచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

దస్తావేజు పోయినది

మా తండ్రి గారైన వీరమళ్ళ (లేటు) అప్పారావు గారికి చెందిన ది.23.06.1980 సం.రం తేదీ గల రిజిస్టర్డు క్రయదస్తావేజు నెం.1666/1980 ది.06.12.2022 సం.రం తేదీన మా ఇంటి నుండి బయలుదేరి కోటగుమ్మం సెంటర్ లో గల జిరాక్సు సెంటర్‌కు జిరాక్సు తీయించు నిమిత్తం నాబండిపై వెళ్ళుచుండగా జిరాక్సు సెంటర్ దగ్గరకు చేరుకొనేసరికి చూసుకొనగా ఒరిజినల్ దస్తావేజు దారిలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెదికిననూ కనిపించలేదు. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

వీరమళ్ళ వరప్రసాద్, రవి క్లినిక్, డో.నెం.6-1-23, ఆశ్రమ వీధి, పిఠాపురం, సెల్: 9494317044

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION

Tenders invited from contractors for NIT No.48 to 49/2022-23, Dt.21.12.2022 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 2 works Est. cost varies from Rs.9.50 Lakhs to Rs.10.00 Lakhs.
Last date for receipt of tender Dt:02.01.2023 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457

Sd/- **V.LAKSHMANA REDDY,**
Executive Engineer, APEWIDC, Kakinada.

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
0.S.No.446/2020

Between :
Nukarapu Venkata Rao ...Plaintiff
And
1.Varanasi Satish
2.Kamireddy Appaji and Others ...Defendants

To:
D1. Varanasi Satish, S/o. Babu Rao, Hindu, aged 40 Years, Dairy Farm Center, Rajiv Gruhakalpa, Block No.46, FF2, Kakinada, E.G.Dist ...1st Defendent

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.28.12.2022 సం॥రం తేదీ ఉదయం 10.30ని॥లకు** వీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **T.S.R.మూర్తి(అంజిబాబు)**
21.12.2022 అడ్వకేట్, రాజమండ్రి.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
0.S.No.72/2022

Between :
శ్రీ రాగు అచ్చిబాబు -వాది
And
1.శ్రీ అక్కాబత్తుల చిన్నారావు
2.మొహమ్మద్ షాఫియా -ప్రతివాదులు

టు
1వ ప్రతివాది :
అక్కాబత్తుల చిన్నారావు, తండ్రి : సింహాద్రి, డోర్ నెం: 1-2-10/2, మెరకవీధి, కొవ్వూరు, కొవ్వూరు(మం), ప.గో.జిల్లా, ప్రస్తుతం తూ.గో.జిల్లా.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు ఎన్ని సార్లు దావా సమన్లు పంపించు చున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున **ది.27.12.2022 వ తేదీ ఉ. 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేవణలు ఏమైనా వున్నచో తెలియపరుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

కొవ్వూరు, **వి.ఆర్.వి.ప్రసాద్**
21.12.2022 అడ్వకేట్, కొవ్వూరు.

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు ఎస్సీ, ఎస్టీ కోర్టు రాజమహేంద్రవరం.
I.A: 172/2022
In
AS 88/2017

Between:
1. K. Venkateswara Rao ...Petitioner/Appellant/Defendant
And
1. Ponnada Apparao and another ......Respondents/Plaintiffs

To,
R6. Challapalli Padmavathi, D/o. Late Ponnada Appa Rao, W/o. Venkateswar Rao, Age : 48 years, Occ: Housewife, R/o. Near Neelamma Cheruvu, Samalakota, East Godavari District

పై అపీలు గ్రంథమును ప్రతివాది/డిఫెండెంట్, రెస్పాండెంట్స్/ప్లేంటిఫ్ఫు అయిన పొన్నాడ అప్పారావు మరియు అతని భార్య సూర్యవతి పై దాఖలు చేసియున్నారు. సదరు పై గ్రంథంలో 1వ రెస్పాండెంట్/ప్లేంటిఫ్ఫు **ది.30.07.2022వ** తేదిన మరణించి నందున అతని వారసులుగా 3 నుండి 8వ రెస్పాన్డెంట్స్ ను ప్రతివాదులుగా పై అపీలు గ్రంథములో చేర్చుటకు పిటిషన్ దాఖలు చేయగా, 6వ ప్రతివాదికి శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా 6వ ప్రతివాది వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పి పంపి వేయుచున్నారు. శ్రీ కోర్టు వారు సదరు పై గ్రంథము నందు 6వ ప్రతివాదికి పేపరు పబ్లికేషన్ ద్వార పై గ్రంథము నందు నోటీసును ఆర్డరు చేసియున్నారు. పై గ్రంథము నందు 6వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం **ది.28-12-2022వ తేదికి** వాయిదా వేసి ఉన్నారు.

కావున **ది.28.12.2022 తేదిన ఉదయం 10:30 గం:లకు** మీరు స్వయముగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి పై గ్రంథము నందు మీ ఆక్షేపణలును తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పై గ్రంథము నందు మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తెర్మనిన్చెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
రాజమండ్రి **గుత్తికొండ మురళిధర్**
21.12.2022 అడ్వేకేటు, రాజమండ్రి
ఫోన్: 9397918416

గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక శాఖ గ్రంథాలయానికి ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ అధినేత డివివి సత్యనారాయణ నిరుద్యోగుల సౌకర్యార్థం వివిధ పోటీ పరీక్షలకు ఉపకరించే పుస్తకాలను అందజేశారు. పోలీస్, ఎస్ఐ, బ్యాంక్ ఎస్ఎస్‌సి ఎపి పిఎస్‌సి ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు స్టడీ మెటీరియల్ వినియోగిం చుకుని ఉద్యోగాలకు పొందాలని గ్రంథాలయ పాలకులు కల్వకొండల సత్య నారాయణ కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ స్థలదాత మూది నారాయణ స్వామి, మాజీ జడ్‌పిటిసి శిడగం వెంకటేశ్వరరావు, వైసిపి మండల ఇన్చార్జ్ బదిరెడ్డి గోవిందబాబు, కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, కోరాడ ప్రసాద్ తొండారపు రాంబాబు, జువ్వెన వీర్రాజు, విశ్రాంత ఉద్యోగులు చెన్నాప్రగడ సత్యగాంధీ, మజ్జి నాగేశ్వరరావు, యస్ ఏసు బాబు పాల్గొన్నారు.

కళాశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - కాజులూరు

పభుత్వ జూనియర్ కళాశాలలో విద్యుత్ అంతరాయాన్ని అధిగమించేందుకు విద్య కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ మహాలక్ష్మి దంపతులు బుధవారం రూ.30 వేల విలువచేసే ఇన్వర్టర్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రినిపాల్, అధ్యాపకులు దాతను సత్కరించారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో
CC నెం.969/2020

Between:
చక్క ఏసుపాదం ...కంప్లయింట్
అండ్
షేక్ ముర్తాజ ...ముద్దాయి

పై నెంబరు కేసులో ముద్దాయి అయిన షేక్ ముర్తాజ S/o.అక్బర్, డోర్‌నెం.62-4-5, ఆకాశపు వారి వీధి, J.రామారావు పేట, జగన్నాయకపురం, కాకినాడ తూర్పు గోదావరి జిల్లా, అనువారికి ఎన్ని పర్యాయములు ముద్దాయికి సమన్లు పంపిననూ తీసు కొనకుండా తప్పించుకొనుచున్నందున చెక్కు కేసులో ముద్దాయి అయిన మీకు సమన్లు అమలు నిమిత్తం ఈ ప్రకటన ద్వారా అమలు జరుపుటకు కోర్టు వారు ఉత్తర్వులు యిచ్చినారు.

కావున మీరు పై కోర్టులో ది.02-01-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరు అయ్యి అభ్యంతరము ఉన్నచో స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని హాజరు అవ్వగలరు. లేని యెడల మీపై పరోక్షమున తీర్మానము చేయబడును.

G.సాయికృష్ణ, K.ప్రసాద్,
తాడేపల్లిగూడెం అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.
ది.21-12-2022 సెల్: 98483 77977

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.10/2012

Between:
శ్రీధర బుచ్చి రామలింగేశ్వరరావు వగైరా...వాదులు
Vs
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పిప్పర వగైరా ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో ఐదవ ప్రతివాది శ్రీమతి శ్రీధర విశాలాక్షి భర్త శ్రీధర కాశి వర విశ్వేశ్వర రావు, డోర్‌నెం.5-133, వి.టి.ఛానల్ రోడ్, పైడిపర్రు, తణుకు మండలం మరియు ఆరవ ప్రతివాది ఆకెళ్ళ మాధవి భర్త వెంకట నరసింహం తండ్రి శ్రీధర కాశి వర విశ్వేశ్వరరావు, డోర్.నెం.122-8-106, దుర్గనగర్, మల్లయ్యపేట, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా మరియు ఏడవ ప్రతివాది శ్రీధర గురు ప్రసాద్ తండ్రి శ్రీధర కాశి వర విశ్వేశ్వరరావు, డోర్‌నెం.5-133, వి.టి.ఛానల్ రోడ్, పైడిపర్రు, తణుకు మండలం అనువారు పైనెంబరు దావాలో కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొననందున /evade చేయుచున్నందున శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున సదరు ఐదవ ప్రతివాది శ్రీమతి శ్రీధర విశాలాక్షి ఆరవ ప్రతివాది ఆకెళ్ళ మాధవి, ఏడవ ప్రతివాది శ్రీధర గురు ప్రసాద్‌లు ది.06-01-2023వ తేదీన ఉదయం గం.10-30 నిమిషములకు పైన తెలిపిన కోర్టులో స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

తాడేపల్లిగూడెం, **ధూళిపాళ సూర్య రామారావు**
తేది.14-12-2022 పిటిషనర్ల తరపు న్యాయవాది

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.1700 of 2021

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly] Andhra Bank
rep.by Manager, Credit Card Division
Head Office, Koti, Sultan Bazar,
Hyderabad.
...Plaintiff.
And
Mr.Rama Murty Mutyala,
Aged about 29 yrs, Occ: Business,
S/o Mr.Gopalakrishna Murty, R/o 1/296/1,
Edarapalli, Near Axis Bank,
Amalapuram-533201.
or
Mr.Rama Murty Mutyala,
S/o Mr. Gopalakrishna Murty,Proprietor,
Sri Sai Durga Agencies, D.no.2-103,
Mutyalavari Meraka, Kesanapalli
Malikipuram – 533244.
.Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 1700 Of 2021 on the file of Hon'ble IX Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 2,38,486.35 pertaining to your credit card. You are therefore directed to appear in person or through Advocate on 30.12.2022 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell: 98496-66587